# నిబంధనలకు విరుద్ధంగా 22ఎ పరిధిలో చేర్చిన భూముల విడుదలపై రాష్ట్రవ్యాప్తంగా హర్షం

## ...మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు

ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా 22ఎ పరిధిలో చేర్చిన భూములను విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు తెలిపారు.ఈ నిర్ణయం రాష్ట్ర ప్రజానీకానికి, ముఖ్యంగా 22ఎ బాధితులకు ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన,ఎన్నో సంవత్సరాలుగా పేద,మధ్యతరగతి ప్రజలకు చెందిన ఇళ్ల స్థలాలు,పంట భూములు 22ఎ పరిధిలో ఉండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.2019లో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కూటమి నాయకులపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా వారి భూములను కూడా 22ఎ జాబితాలో చేర్చిన ఘటనలు జరిగాయని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్న సమయంలో తాడేపల్లి ప్యాలెస్ సమీపంలో హెలిప్యాడ్ నిర్మాణానికి రైతు భూమి ఇవ్వనందుకు,అధికార అహంకారంతో ఆ రైతు భూమిని 22ఎ కింద చేర్చి హెలిప్యాడ్ నిర్మించి వినియోగించుకున్న ఘటనపై వైసీపీ పార్టీ సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులకు నచ్చని వ్యక్తుల వ్యవసాయ భూములు,ఇళ్ల స్థలాలు, అలాగే కూటమి నాయకుల భూములను కక్షసాధింపులో భాగంగా 22ఎలో చేర్చి ప్రజలను మానసిక వేదనకు గురిచేసినట్లు ఆయన విమర్శించారు.కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం కాలంలో నిబంధనలకు విరుద్ధంగా 22ఎ కింద చేర్చిన భూములను విముక్తి కల్పించాలని నిర్ణయం తీసుకోవడం ద్వారా ప్రజలకు న్యాయం జరిగిందని,రాష్ట్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం,ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన అన్నారు.ఇప్పటివరకు 22ఎ పరిధిలో ఉన్న ప్రైవేట్ భూముల యజమానులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా తమ భూములు,ఇళ్ల స్థలాలు 22ఎ జాబితా నుండి తొలగించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. భూములు 22ఎలో ఉండటంతో ఇళ్లు నిర్మించేందుకు బ్యాంకు రుణాలు,పంట రుణాలు పొందే అవకాశాలు కూడా లేక ప్రజలు ఆర్థికంగా నష్టపోయారని చెప్పారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆ సమస్యలు పరిష్కారమయ్యాయని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే 22ఎ భూములను నిబంధనల ప్రకారం తొలగించే అధికారాన్ని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ఆర్డీవో అధికారులకు అప్పగించడం ప్రజలకు ఎంతో సౌకర్యవంతమైన నిర్ణయమని పేర్కొన్నారు.రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను నిబంధనల పేరుతో ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆయన కోరారు. ప్రభుత్వం 22ఎ నిబంధనలను సడలించిన నేపథ్యంలో,రెవెన్యూ అధికారులు మానవతా దృక్పథంతో బాధితులు సమర్పించిన పిటిషన్లను కొత్త మార్గదర్శకాల ప్రకారం వెంటనే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని, దీంతో ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ప్రజలందరికీ ఉపయోగపడేలా చేయాలని యాగంటి మల్లిఖార్జున రావు విజ్ఞప్తి చేశారు.



## వేతనాల పెంపు కోసం రెండో రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఫిబ్రవరి 24 :వేతనాలు పెంచుతూ జీవో విడుదల చేయకపోతే అసెంబ్లీ ముట్టడి చేస్తాం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు రెండవ రోజు దీక్షలు చేపట్టారు అందులో భాగంగా మైలవరం ఐసిడిఎస్ కార్యాలయం ముందు మంగళవారం రెండవ రోజు అంగన్వాడి కార్యకర్తలు దీక్షలు కొనసాగించారు, ఈసందర్భంగా సిఐడియూ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దల తీరు అంగన్వాడీల పట్ల అత్యంత సులకనభావంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు, ఫంక్షన్ల పంపిణీలో అంగన్వాడీలు ఉన్నారు, అనేక సంక్షేమ పథకాలకు సంబంధించి సర్వేలు, బిఎల్ఓ డ్యూటీలు, రకరకాల పేరుతో ప్రభుత్వ పనులు చేపించుకుంటూ వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వానికి అంగన్వాడీ కార్యకర్తలు జీతాలు పెంచడానికి ఎందుకు చేతులు రావడంలేదని ప్రశ్నించారు, మెడలోంచి జీతాలు పెంచుకుంటామని అన్నారు,రెండుసంవత్సరాలుగా వెట్టి చాకిరి చేపిస్తూ వేతనాల పెంపు మరిచినారని, రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయిస్తూ, జితాలు పెంచుతు జీవో విడుదల చేయకపోతే అంగన్వాడీలు రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తారని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో మైలవరం ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఆర్ వి పుష్పకుమారి, సిహెచ్ శారద, సరోజిని, ఉష, అపర్ణ, కవిత, తదితరుల పాల్గోన్నారు

## నాగార్జునసాగర్ APRJC కళాశాలలో అవగాహన సదస్సు

### ...మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీజ్ బాషా



ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24: విజయపురి సౌత్ (నాగార్జునసాగర్) లోని ఆర్జేసీ కళాశాలలో మంగళవారం రోజున మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీజ్ బాషా ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.యువత భవిష్యత్తు సురక్షితంగా ఉండాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ సదస్సులో డ్రగ్స్ దుష్ప్రభావాలు,ర్యాగింగ్ ప్రమాదాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ షేక్ నఫీస్ బాషా మాట్లాడుతూ... డ్రగ్స్ అనే మహమ్మారి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని పేర్కొన్నారు.క్షణిక ఆనందం కోసం డ్రగ్స్ వైపు మళ్లడం జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తుందని హెచ్చరించారు.ప్రతి విద్యార్థి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకొని చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ర్యాగింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేస్తున్నదని,ర్యాగింగ్ అనేది సరదా కాదు --- అది శిక్షార్హమైన నేరమని స్పష్టం చేశారు.సీనియర్, జూనియర్ విద్యార్థులు పరస్పరం సోదరభావంతో కలిసిమెలసి ఉండాలని, కాలేజీ వాతావరణాన్ని స్నేహపూర్వకంగా మార్చుకోవాలని సూచించారు.అలాగే ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులకు ముఖ్య సూచనలు చేశారు.సోషల్ మీడియా ద్వారా అపరిచితులతో పరిచయాలు పెంచుకోవడం,వ్యక్తిగత వివరాలు,ఓటిపీ లు లేదా బ్యాంకు సమాచారం పంచుకోవడం వల్ల మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని వివరించారు. అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని,చిన్న చిన్న విషయాలపై గొడవలు పడకుండా పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని ప్రేరణాత్మకంగా వివరించారు.మంచి విద్యతో ఉన్నత స్థానాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,తమ విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు.ఈ అవగాహన సదస్సును విద్యార్థులు ఆసక్తిగా విని, పోలీస్ శాఖ సూచనలను పాటిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎస్సై,కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెరగడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలనే స్ఫూర్తి కలిగిందని నిర్వాహకులు తెలిపారు.

## అధునాతన యాంత్రీకరణతో రైతులకు ఊరట

### మొక్కజొన్న కోత ఖర్చు తగ్గించిన బేయర్ కంపెనీ



ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24: పల్నాడు జిల్లా,దుర్గి మండలం లోని రైతులకు గత మూడు సంవత్సరాలుగా మొక్కజొన్న విత్తనాల ఉత్పత్తిలో బేయర్ కంపెనీ నిరంతరం సహకారం అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోంది.రైతులకు అవస రమైన విత్తనాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతూ వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషిస్తోంది.ప్రస్తుతం వ్యవసాయంలో కూలీల కొరత మరియు పెరుగుతున్న పెట్టుబడి వ్యయాలను దృష్టిలో పెట్టుకుని,రైతులపై పడుతున్న ఆర్థిక భారం తగ్గించేందుకు బేయర్ కంపెనీ ఆధునాతన యాంత్రీకరణను ప్రవేశపెట్టింది.ముఖ్యంగా మొక్కజొన్న కోత కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన హార్వెస్టర్ యంత్రాల ద్వారా ఎకరాకు సుమారు రూ.4,000 నుండి రూ.5,000 వరకు ఖర్చు తగ్గుతున్నట్లు రైతులు తెలిపారు.దీంతో కూలీలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గి, సమయం మరియు వ్యయం రెండూ ఆదా అవుతున్నాయి.పోలేపల్లి గ్రామానికి చెందిన రైతులు ఈ నూతన యాంత్రీకరణపై హర్షం వ్యక్తం చేస్తూ, కంపెనీ ఏరియా మేనేజర్ హరికృష్ణ, కంపెనీ కాంట్రాక్టర్ సతీష్,కంపెనీ సూపర్వైజర్ పవన్,ఏజెంట్లు బైరెడ్డి శివశంకర్ రెడ్డి,కొండసాని వెంకటరెడ్డి,దేశం వెంకటరెడ్డి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఆధునాతన యాంత్రీకరణ పద్ధతులను అందుబాటులోకి తీసుకువచ్చి రైతులకు మరింత సహాయం చేయాలని రైతులు కోరుతున్నారు.ఈ చర్యలతో వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగం పెరిగి,రైతుల ఆదాయం మెరుగుపడుతుందని స్థానిక రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## 9వ రోజుకు చేరిన సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె



ఐ ఎన్ బి టైమ్స్ తిరువూరు ఫిబ్రవరి 24 :తిరువూరులో 9వ రోజుకు చేరిన సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మెజీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని 2019 నుండి 2024వరకు పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేయాలని ఉద్యోగుల డిమాండ్ చేశారు.చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని ఉద్యోగులకు 5లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమాను కల్పించాలన్నారు.2019 న తర్వాత సహకార సంఘాల చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి అనేక ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్న డివిడెంట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసిన ఉద్యోగులు.

## షేక్ షాకీర్ కుటుంబానికి సహాయం అందించిన షేక్ సుభాని (మేస్త్రి)



ఐ ఎన్ బి టైమ్స్ చందర్లపాడు ఫిబ్రవరి 24 :ఇటీవల చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామం లో జరిగిన ట్రాక్టర్ ప్రమాదం లో కుమారున్ని కోల్పోయిన షేక్ షాకీర్ కుటుంబానికి నందిగామ పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని ఆర్థిక సహాయం అందించారు.రంజాన్ మాసం సందర్భంగా నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ఆదేశాల మేరకు చింతలపాడు గ్రామం లో ఇటీవల జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో కుమారున్ని కోల్పోయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త షేక్ షాకీర్ కుటుంబ సభ్యులకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందిగామ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని (మేస్త్రి) నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, వారి కుటుంబ సభ్యులకు దుస్తులు, మరియు 10వేల రూపాయల నగదును అందించి ఆయన దాత్రుత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ మైనారిటీ విభాగం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ అలీ(కట్టప్ప), గ్రామ నాయకులు షేక్ జానీ, పూర్ణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పదేళ్లుగా ఒకే వ్యక్తి పాల పంపిణీ

### 16న 110 కుటుంబాలకు పాల సరఫరాఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్

అమరావతి,ఫిబ్రవరి24: రాజమహేంద్రవరంలో కల్లోలం సృష్టించిన కిడ్నీ వ్యాధులు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పటివరకు 16 మంది బాధితులను అధికారులు గుర్తించగా.. వారిలో ఐదుగురుబి మృతి చెందారు. ఈ వ్యవహారంపై ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ మీడియా సమావేశం నిర్వహించారు. బాధితులు ఆ వ్యక్తి నుంచి పదేళ్లుగా పాలు పోయించుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల పాల రుచిలో తేడా వచ్చిందని, వాంతులు కావడంతో అస్వస్థతకు గురై వివిధ ఆస్పత్రుల్లో చేరినట్లు చెప్పారు. బాధితులు ఒకే ప్రాంతం నుంచి రావడంతో వైద్యులకు అనుమానం వచ్చింది. పాలు తాగడం వల్లే ఇలా జరిగిందని వారు అధికారులకు చెప్పారు. ఈ నెల 16న ఆ వ్యక్తి 110 కుటుంబాలకు పాలు పోశారు. 315 మంది నుంచి రక్త నమూనాలు సేకరించాం. కొన్ని పరీక్షలు చేయించాం. నివేదికలు రావాల్సి ఉందన్నారు. పోలీసు ఫోరెన్సిక్ బృందం కూడా నమూనాలు సేకరించింది. కూలెంట్ లీకేజీనే ప్రస్తుత పరిస్థితికి కారణమని ప్రాథమికంగా అంచనాకు వచ్చాం.

